
సాక్షి చిత్తూరు

ఆదివారం । 9 । మార్చి । 2025



## గొప్పలు చెప్పారు.. వెళ్లిపోయారు

జిల్లా కేంద్రంలోని నాగయ్య కళాక్షేత్రంలో మహిళా దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. - 8లో



## ప్రజాధనం దుర్వినియోగం

వి.కోట మండలంలో రూ.లక్షలతో వేసిన రోడ్డును కూటమి నేతలు ధ్వంసం చేసి ప్రజాధనం దుర్వినియోగం చేశారు. - 8లో



## 'పది' ప్రశ్నపత్రాలు వచ్చేశాయ్

పదో తరగతి పరీక్షల ప్రశ్నపత్రాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. డీఆర్వో, డీఈవో సమక్షంలో స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు. - 8లో

## రంజాన్ వేళలు

| | ఇఫ్తార్ ఆదివారం (సా) | సహర్ సోమవారం (ఉ) |
|---|---|---|
| చిత్తూరు | 6-28 | 5-04 |
| పుంగనూరు | 6-30 | 5-08 |

# చుక్క తాగి.. చక్కెరొచ్చరో!



- పెడదోవ పడుతున్న యువత
- ఫ్యాషన్ పేరుతో మందుకు బానిస
- తరుముతున్న మధుమేహం

పార్టీ లేదా పుష్పా.. అంటూ ప్రతి చిన్నదానికి చుక్కేస్తే కానీ యువత చిల్ కావడం లేదు.. ఇందులో అమ్మాయిలు కూడా దీనికే జై కొడుతున్నారు.. ఇంకేముంది మద్యం మత్తుకు తెలియకుండానే యువతీ, యువకులు బానిసలవుతున్నారు. సరదాగా చుక్క తాగి చక్కెరొచ్చరో..ఫలితంగా మధుమేహం వెంటాడి.. ఇతర జబ్బులను వెంటేసుకొచ్చి యువతను నిర్వీర్యం చేస్తోంది. జిల్లాలో పెరుగుతున్న కేసులను చూసి .. యువత చుక్కేసే సరదాలకు స్వస్తి చెప్పాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

- యువతులు సైతం మత్తులో జోగుతున్న వైనం
- వెంటాడుతున్న పలు రకాల జబ్బులు
- యువతులకు గర్భస్త సమస్యలు
- హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు

కాణిపాకం : జిల్లాలోని యువత పెడదోవ పడుతోంది.. మత్తులో జోగుతోంది. ఫ్యాషన్ పేరుతో మందుకు బానిసవుతోంది. మావా..రెండు పెగ్గులా అంటూ వాలిపోతోంది. యువకులతో పాటు యువతులు సైతం మద్యం మైకంలో పడుతోంది. ఈ తరుణంలో మధుమేహం తరుముతోంది. పలు రకాల జబ్బులను వెంటేసుకొస్తోంది యువతుల్లో గర్భస్త సమస్యలను తెచ్చిపెడుతోంది. ఇలాంటి కేసులు జిల్లాలో అధిక సంఖ్యలో నమోదవుతున్నాయి. దీంతో వైద్య నిపుణులు యువత మేలుకో అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో యువత సిటీ కల్చర్‌కు అలవాటు పడుతోంది. పట్టణ ప్రాంతాల వాసులతో పాటు పల్లె వాసులు సైతం ఫ్యాషన్‌కు మంత్ర ముగ్ధులవుతున్నారు. ప్రధానంగా మద్యం తాగడాన్ని స్టైలిష్‌గా మార్చుకుంటున్నారు. చిన్న పాటి ఫంక్షన్లలో కూడా పార్టీ లేదా పుష్పా అంటూ మద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. చిల్ అవుదామని చివరకు మద్యం మత్తులో లీనమవుతున్నారు. కొందరు మద్యం సేవించే వారినే ఎక్కువగా యువతులు ఇష్టపడుతున్నారని తెలిసి ఆ మైకంలో పడుతున్నారు.



టెస్ట్ చేస్తున్న సిబ్బంది

ముఖ్యంగా యువతులు సైతం మత్తులో చిత్తవుతున్నారు. ఇంటికి దూరంగా ఉంటున్న యువతులు ఈ మద్యం చేతిలో చిక్కిపోతున్నారు. ఇలా చిత్తవుతున్న యువతను తీపి తరుముతోంది.

### తియ్యగా తినేస్తున్న మద్యం..

జిల్లాలో మద్యం తీసుకునే యువత సంఖ్య గణనీయంగా పెరిగింది. విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్నారు. మద్యం మత్తులో పడిన యువత పెగ్గ నోట్లో పడకుండా కునుకు తీయడం లేదు. ఇలా మత్తులో పడిన యువత పలు రకాల జబ్బులను కొని తెచ్చుకుంటోంది. అందులో ప్రధానంగా మధుమేహం ఒకటి. ఇది మనిషిని తియ్యగా హరిస్తోంది. ఈవిషయం తెలియకుండా యువత మద్యం మత్తులో ఉండిపోతున్నారు. ఆ తర్వాత ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారు. ఇందులో టైప్ 1, టైప్ 2గా వైద్యులు చెబుతున్నారు.

SUNDAY SPECIAL

### అనర్థాలు...

- అధిక మద్యం తాగే వ్యక్తులకు దయాబెటిక్ అటాక్ అయి క్లోమ గ్రంథి దెబ్బతింటుంది.
- గుండె జబ్బు
- మెదడుపై ప్రభావం
- కడుపు సంబంధిత సమస్యలు
- లివర్ దెబ్బతినడం
- సంతాన లేమి..
- యువతుల్లో..గర్భ సంబంధిత సమస్యలు పుట్టుకొస్తాయి.
- తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం
- నెల తక్కువగా పిల్లలు పుట్టడం
- అవయ లోపంతో పిల్లలకు జన్మనివ్వడం
- పిల్లలు పుట్టకపోవడం
- అబార్షన్‌లు కావడం
- క్యాన్సర్
- మానసిక సమస్యలు వస్తాయి.

### మధుమేహ వ్యాధి లక్షణాలు

- ఎక్కువ దాహం
- ఆకలి మందగించడం
- తరచూ మూత్ర విసర్జన
- వాంతులు
- మనిషి సన్నబడిపోవడం (లేదా) లావు కావడం
- కంటిచూపు మందగించడం
- నీరసం
- అలసట

### పెరుగుతున్న డయాబెటిక్ కేసులు

జిల్లాలో 18,72,951 జనాభా ఉంది. ఇందులో 18 ఏళ్లు పైబడిన వారు 15,62,422 మంది ఉండగా...18–44 మధ్య వయస్సు వారు సుమారు 8 లక్షల మంది ఉండవచ్చునని అధికారుల అంచనా. ఇటీవల కాలంలో యువతను సైతం మధుమేహం భయపెడుతోంది. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికల్ డిసీజెస్) సర్వేను చేపడుతోంది. ఇందులో ప్రధానంగా యువతను కూడా సర్వే చేయాలని ఆదేశించింది. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 4,56,511 (18 ఏళ్లకు పైబడిన వారు) మందికి స్క్రీనింగ్ పరీక్ష చేశారు. ఇందులో 6 వేల మందికి మధుమేహం ఉన్నట్లు గుర్తించింది. చాలా మంది డయాబెటిక్ ఉందని చెప్పుకోవడానికి సిగ్గు పడుతున్నారు. వీళ్లంతా ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు.

### 30 నుంచి 40 శాతం మంది యువతే..



మారుతున్న జీవనశైలి, వృత్తి, ఉద్యోగ జీవితాల్లో ఒత్తిడులు, వంశపారంపర్యంగా మధుమేహం వస్తోంది. అయితే మద్యం సేవించడం కారణంగా కూడా డయాబెటిక్ అటాక్ చేస్తోంది. ఇది ఒకప్పుడు 50, 60 ఏళ్లు దాటిన వారికి వచ్చేవి. కానీ ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా 30 ఏళ్లలోపు వారు కూడా బాధితులవుతున్నారు. పల్లె, పట్నం తేడా లేకుండా అంతటా వస్తున్నాయి. గతంలో వీధికొక్కరో..ఊరికిద్దరో ఉండే బాధితుల సంఖ్య ప్రస్తుతం ఇంటికొకరిగా మారిపోయింది. ఈ వ్యాధుల బారిన పడుతున్న వారిలో యువత అధిక సంఖ్యలో ఉండడం ఆందోళన కలిగిస్తోంది. మొత్తం బాధితుల్లో 30 నుంచి 40 శాతం మంది వరకు యువతే ఉన్నట్లు అంచనా.

### మద్యం ముట్టుకోకపోవడం మంచిది



మద్యం చేతిలో యువత ఓడిపోతోంది. లక్ష్యానికి దూరమై.. అదొక్కటే ప్రపంచమనుకుంటున్నారు. కానీ అది వయస్సుతో పని లేకుండా మనిషిని హరిస్తుందనే విషయాన్ని గుర్తించాలి. డయాబెటిక్‌ను తెచ్చిపెడుతోంది. ఈ కారణంగా పలు రకాల జబ్బులు పట్టి పీడిస్తాయి. డయాబెటిక్ వచ్చిన వ్యక్తికి..పలు అవయవాలపై ప్రభావం చూపి మంచానికి పరిమితం చేస్తోంది. యువత మద్యం జోలికెళ్లకపోవడం మంచిది. ఒక వేళ ఆరంభంలోనే డయాబెటిక్ లక్షణాలు కనిపిస్తే..డాక్టర్‌ను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

– శ్రీకాంత్, జనరల్ ఫిజీషియన్, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి (అపోలో), చిత్తూరు

### జల్సా వద్దు జాగ్రత్తే ముద్దు



జల్సా పేరుతో మద్యం ముట్టుకుంటున్నారు. యువకులకు దీటుగా కొందరు యువతులు సైతం మద్యం సేవిస్తున్నారు. అడిగితే పార్టీ.. లైట్ తీసుకోమంటున్నారు. ఈ ప్రభావం కొద్ది రోజుల్లోనే బయటపడుతుంది. ప్రధానంగా మధుమేహానికి గురై ఇబ్బంది పడాల్సి వస్తుంది. దీని ఎఫెక్ట్ గర్భంపై సంతానాన్ని దెబ్బతీస్తుంది. పుట్టబోయే పిల్లలపై ప్రభావం చూపుతుంది. గమనించి జాగ్రత్త పడితే మీరు ఆయుస్సు పోసుకోవడంతో పాటు బిడ్డకు ఆయుస్సు పోస్తారు. –ఉష్రశ్రీ, గైనిక్, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి చిత్తూరు

### అధికంగా ఆస్పత్రికి వస్తున్నారు..



మానసిక జబ్బులతో బాధపడేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈ జబ్బులో మద్యం సేవించే వారి సంఖ్య కూడా ఉంది. ముఖ్యంగా యువత ఫ్లూట్‌గా తాగి మతిపోగొట్టుకుంటున్నారు. కొన్నేళ్లుగా మద్యం సేవించి.. మానసికంగా ఇబ్బంది పడుతున్న వారు ఆస్పత్రికి అధికంగా వస్తున్నారు. చికిత్స తీసుకుంటున్నారు. ఇంత వరకు రాకుండా చూసుకోవాలంటే అది యువత చేతుల్లోనే ఉంది.

–జయప్రియ, మానసిక వైద్యులు, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి (అపోలో), చిత్తూరు

## న్యూస్‌రీల్

### అతివలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : ఎస్పీ



మహిళలు, విద్యార్థులతో ఎస్పీ మణికంఠ

చిత్తూరు అర్బన్ : 'పోలీసుశాఖ అంటేనే సవాళ్లతో కూడుకున్నది. పని ఒత్తిళ్లు కచ్చితంగా ఉంటాయి. అందులోనూ మహిళలు వారి స్థాయికి మించి విధులు నిర్వర్తిస్తున్నారు. ఇదే సమయంలో ప్రతి మహిళా వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. ఆరోగ్యం బాగుంటేనే విధులు నిర్వర్తించడం సాధ్యమవుతుంది' అని చిత్తూరు ఎస్పీ మణికంఠ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో చిత్తూరులోని మిట్టూరులో ఉన్న పోలీసు ఆసుపత్రిలో నిర్వహించారు. పలు పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అలాగే జిల్లాలో ఉత్తమ విధులు నిర్వర్తించిన మహిళా పోలీసులకు ఎస్పీతో పాటు ఆయన సతీమణి హర్షితతో కలిసి బహుమతులు అందించారు. కార్యక్రమంలో డీఎస్పీ విజయశేఖర్, సీఐలు శ్రీవాంతి, జయరామయ్య, పాల్గొన్నారు.

### ఇద్దరు మహిళలకు అవార్డు

రొంపిచెర్ల : రొంపిచెర్ల మండలంలో మహిళా శిశుసంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఇద్దరికి ఉత్తమ అవార్డులను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అందజేశారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో మంచి ప్రతిభ కనబరిచిన పులిచెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని రొంపిచెర్ల మండల ఐసీడీఎస్ సూపర్ వైజర్ శిరీష, రొంపిచెర్ల–1 అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న కమర్నాద్ చిత్తూరులోని నాగయ్య కళా క్షేత్రంలో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ వేంకటేశ్వరి, సీడీపీవో మలీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ అదాలత్‌లో 8201 కేసుల పరిష్కారం

చిత్తూరు అర్బన్ : జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 8,201 కేసులు పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అదాలత్ లో సివిల్ కేసులు 257, క్రిమినల్ 7790 , ప్రిలిటిగేషన్ 114 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు.

# మహిళల దృఢ సంకల్పంతోనే ప్రగతి



పార్టీ నాయకులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న ఇందుమతి

చిత్తూరు కార్పొరేషన్ : పురుషులతో సమానంగా ఎదుగుతున్నామని వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి సతీమణి ఇందుమతి తెలిపారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు అంజలిరెడ్డి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఇందుమతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్రాంత టీచర్ అరుణకుమారి, వ్యాపారి ధనమ్మ, కూరగాయల వ్యాపారి కళమ్మ, చిల్లర దుకాణం వ్యాపారి రమీల, పారిశుద్ధ్య కార్మికులు మంగమ్మ, కల్పన, అంకమ్మను సన్మానించారు. మహిళా సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. జిల్లా అధికార ప్రతినిధి గాయత్రిదేవి, రాష్ట్ర మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి లీనారెడ్డి, రాష్ట్ర మున్సిపల్ విభాగం ప్రధాన కార్యదర్శి హరిణిరెడ్డి, చిత్తూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సరళ మేరీ, నియోజకవర్గ కల్చరల్ అధ్యక్షురాలు కౌసర్‌జాహన్ మాట్లాడారు. మహిళలు దృఢ సంకల్పంతో పయనిస్తేనే కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. చివరిగా కేక్‌కట్ చేయగా పార్టీ నాయకులు కలిసి ఇందుమతిని సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు మహిళా పోలీసులకు సెలవు

చిత్తూరు అర్బన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని మహిళా పోలీసులందరికీ ఆదివారం సెలవు ఇస్తున్నట్లు చిత్తూరు ఎస్పీ మణికంఠ తెలిపారు. శనివారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్న నేపథ్యంలో దీన్ని పని దినంగా గుర్తిస్తూ.. మరుసటి రోజు సెలవు ఇస్తున్నట్లు ప్రకటించారు. పోలీసులంటేనే 24 గంటలు ఆన్ డ్యూటీలో ఉండాల్సిందేనని, అయితే జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది, హోం గార్డులుగా విధులు నిర్వర్తిస్తున్న మహిళలందరికీ ఆదివారం ప్రత్యేక సెలవు ఇస్తున్నామని ఎస్పీ వెల్లడించారు.

### డీఎస్సీ ఎంపిక జాబితాలు బహిర్గతం చేయాలి



రెడ్డిశేఖర్‌రెడ్డి

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుల డీఎస్సీల వారీగా ఎంపిక జాబితాలు బహిర్గతం చేయాలని వైఎస్సార్ టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర ట్రెజరర్ రెడ్డిశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల 1984 డీఎస్సీ నుంచి చివరిగా నిర్వహించిన డీఎస్సీ వరకు రోస్టర్ కం మెరిట్ జాబితాలు వెబ్‌సైట్‌లో పొందుపర్చాలన్నారు. ఆ జాబితాలను విద్యాశాఖ అధికారులు ఎందుకు గోప్యంగా పెడుతున్నారో అర్థంకావడం లేదన్నారు. అన్ని జాబితాలు వెబ్‌సైట్‌లో నమోదు చేయకుండా టీచర్లతో చెలగాటం ఆడటం సరైన పద్ధతి కాదన్నారు. జాబితాలు బహిర్గతం చేస్తే తప్పుల సవరణకు అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం సీనియారిటీ జాబితాల్లో తప్పుల సవరణకు దూర ప్రాంతాల నుంచి టీచర్లు జిల్లా కేంద్రానికి రావడం సరికాదన్నారు. డ్రాయింగ్ అధికారుల వద్ద సవరణలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

### రాజీ చేసుకున్న తీర్పు అంతిమం



కక్షిదారులకు పత్రాలు అందజేస్తున్న జడ్జి

చిత్తూరు అర్బన్ : లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకున్న తరువాత.. దీనిపై అప్పీల్‌కు వెళ్లడానికి వీలుండదని, ఇదే అంతిమమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను చిత్తూరులోని జిల్లా న్యాయస్థానాల సముదాయంలో ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా అదాలత్‌ను నిర్వహించామని, ఇందుకోసం 32 బెంచ్‌లను ఏర్పాటు చేశామన్నారు. దీర్ఘకాలికంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి అదాలత్ ఒక్కటే మార్గమన్నారు. జాతీయ అదాలత్ కోసం చిత్తూరు, మదనపల్లె, తిరుపతి ప్రాంతాల్లోని న్యాయస్థానాల్లో 8,199 కేసులను పరిష్కరించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు బాబునాయక్, ఎంవీఎస్.పద్మజ, ఎస్‌పిడి. వెన్నెల, ఎస్.మాధవి, ఎస్.శ్రీనివాసరావు, న్యాయవాదుల సంఘ అధ్యక్షులు శంకర్‌నాయుడు, డీఎస్పీ సాయినాథ్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమరం

ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అడుగుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం వేధింపులు...అక్రమ అరెస్టులకు పాల్పడుతోంది. జిల్లా వ్యాప్తంగా రేపు అంగన్‌వాడీ కార్యకర్తలు మహాధర్నాకు వెళ్లకూడదని ఆంక్షలు విధిస్తున్నారు. కుప్పం పరిధిలో ఏకంగా ఐఏఎస్ కేడర్ అధికారి పీడీ అంగన్‌వాడీ కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని అంగన్‌వాడీ అసోషియేషన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ఐరాల ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తల నుంచి తెల్ల కాగితంపై సంతకాలు చేయించుకుని బెదిరింపులకు దిగుతున్నారు. కూటమి ప్రభుత్వం ఎంత అడ్డుకున్నా ధర్నా ఆపేది లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు వెల్లడిస్తున్నారు.

- కూటమి ప్రభుత్వంపై అంగన్‌వాడీల ఆగ్రహం
- రేపు విజయవాడలో మహాధర్నాకు పిలుపు
- అక్రమ అరెస్టులను ఊరుకునేది లేదంటూ హెచ్చరికలు

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నికలకు ముందు కూటమి టీడీపీ అంగన్‌వాడీ కార్యకర్తలకు గొప్ప గొప్ప హామీలు గుప్పించారు. మాయ మాటలు చెప్పి అంగన్‌వాడీల ఓట్లను వేయించుకుంది. తీరా అధికారంలోకి వచ్చాక కూటమి టీడీపీ మాట మార్చేసింది. కూటమి టీడీపీ అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తి అవుతోంది. కలెక్టర్‌కు పలు మార్లు వినతిపత్రాలు అందజేశారు. అయితే కూటమి ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. దీంతో ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ రేపు విజయవాడలో రాష్ట్ర స్థాయిలో మహాధర్నాకు పిలుపునిచ్చారు. మహాధర్నాకు వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్నారు. అయినా తగ్గేదేలే అంటూ అంగన్‌వాడీలు కూటమి టీడీపీ ప్రభుత్వం తీరుపై విరుచుకుపడుతున్నారు. ధర్నా చేపడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు సీఐటీ యూ మద్దతు పలికింది. ఈ ధర్నాకు వెళ్లేందుకు జిల్లాలోని కుప్పం, చిత్తూరు, నగరి, పలమనేరు, పుంగనూరు, పూతలపట్టు, జీడీ నెల్లూరు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు సిద్ధమయ్యారు. ఈ సమయంలో ఐసీడీఎస్ అధికారులు జూమ్ కాన్ఫరెన్స్‌లు పెట్టుకుని భయాందోళనలు సృష్టిస్తున్నారు. ధర్నాను అడ్డుకునేందుకు ఈనెల 10వ తేదీన సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆంక్షలు విధిస్తున్నారు.

**కూటమి ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీలు ఇవే..**

- ఐసీడీఎస్ ఏర్పడి 50 ఏళ్లు పూర్తవుతోంది. అంగన్‌వాడీలకు 2014 నుంచి వేతనాలు పెంచలేదు.
- 2022లో సుప్రీంకోర్టు అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ తీర్పునిచ్చినప్పటికీ రాష్ట్రంలో అమలు కావడం లేదు.
- అంగన్‌వాడీలకు కనీస వేతనం 26,000 మంజూరు చేసి గ్రాట్యూటీ అమలు చేయాలి.
- రాష్ట్రంలోని మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో విడుదల చేయాలి.
- హెల్పర్ల ఉద్యోగోన్నతులకు నిర్దిష్టమైన విధి విధానాలు రూపొందించి అమలు చేయాలి.
- అంగన్‌వాడీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి.
- సర్వీస్‌లో ఉంటూ మృతి చెందే వారికి మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇవ్వాలి.
- పెండింగ్‌లో ఉన్న సెంటర్‌ల అద్దెలు, టీఏ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.
- ప్రీ స్కూల్స్‌ను బలోపేతం చేసి తల్లికి వందనం పథకంను అమలు చేయాలి.



డిమాండ్‌లు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ అసోషియేషన్ నాయకులు (ఫైల్)

### జిల్లా సమాచారం

| | |
|---|---|
| జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులు: | 12 |
| అంగన్‌వాడీ కేంద్రాలు: | 2,420 |
| ప్రధాన అంగన్‌వాడీ ప్రాజెక్టులు: | 1,795 |
| మినీ అంగన్‌వాడీ ప్రాజెక్టులు: | 619 |
| కార్యకర్తలు, హెల్పర్స్: | 4,206 |

### అక్రమ అరెస్టులు ఊరుకునేది లేదు..



తమ సమస్యలు చెప్పుకునేందుకు ధర్నా చేస్తుంటే అక్రమ అరెస్టులకు పాల్పడం సబబు కాదు. ఇలాంటి పరిస్థితులను ఊరుకునేది లేదు. హామీలను అమలు చేయాలనే కదా అడుగుతున్నాం. అడ్డుకోవాలని ప్రయత్నిస్తే తిరగబడటం ఖాయం.

– లలిత, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు

### బెదిరింపులకు భయపడం



కూటమి ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులకు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడేది లేదు. న్యాయపరంగా మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే కదా మేము అడుగుతున్నాం. మహా ధర్నాకు వెళ్లనివ్వకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించడం దుర్మార్గం.

– షకీలా, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి

### ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



కూటమి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు పూర్తి అవుతున్నా. ఇప్పటి వరకు ఎందుకు హామీలు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తున్నాం. ఎన్నికల సమయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చాలి. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం.

– మమత, సీఐటీయూ కార్వేటినగరం ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి

### ముందస్తు నోటీసులు అన్యాయం



ధర్నాకు వెళ్లనివ్వకుండా ముందస్తుగా నోటీసులు ఇవ్వడం చాలా దారుణం. ఇలాంటి వేధింపులు గతంలో ఎన్నడూ జరగలేదు. హామీలు నెరవేర్చాలని నుంచి పలుమార్లు అడుగుతూనే ఉన్నాం. తొమ్మిది నెలలు పూర్తి అవుతున్నా ఏ మాత్రం స్పందన లేదు.

– విజయ, కార్వేటినగరం సీఐటీయూ అధ్యక్షురాలు

### తెల్లకాగితం పై సంతకాలు చేయించుకుంటున్నారు



అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10వ తేదీన విజయవాడలో మహా ధర్నాకు పిలుపునిచ్చాం. ఈ ధర్నాకు వెళ్లనివ్వకుండా కూటమి టీడీపీ అడ్డుకుంటోంది. అంగన్‌వాడీలను బెదిరించి ముందస్తు నోటీసులు ఇస్తున్నారు. ఎంత అడ్డుకున్నా ధర్నా ఆపేది లేదు.

– వాడ గంగరాజు, సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు, చిత్తూరు జిల్లా

## క్లుప్తంగా

### 110 మద్యం బాటిళ్లు స్వాధీనం

**బంగారుపాళెం :** మండలంలో వేర్వేరు గ్రామాల్లో శనివారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని బలిజపల్లెకు చెందిన వేమన్న తన ఇంటి వద్ద మద్యం విక్రయిస్తుండగా 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. మండలంలోని తుంబకుప్పంలో మునిరత్నంరెడ్డి ఇంటి వద్ద 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. అదే విధంగా విరుపాక్షపురానికి చెందిన గోపి అక్రమంగా మద్యం విక్రయిస్తుండడంతో అతడి వద్ద నుంచి 30 బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. నిందితులను కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలిపారు.

### నాటు బాంబుకు ఎద్దు బలి


ఎద్దు నోరు పేలిన దృశ్యం

**రొంపిచెర్ల :** అడవి పందులను వేటాడేందుకు పొలాల గట్లపై వేటగాళ్లు ఏర్పాటు చేసిన నాటు బాంబులను పొరపాటున ఎద్దు తినే ప్రయత్నం చేయగా నోరు మొత్తం పేలిపోయి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఈ సంఘటన రొంపిచెర్ల మండలం బొమ్మయ్యగారిపల్లె పాతకురవపల్లెకు సమీపంలో శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. రొంపిచెర్ల పంచాయతీ ముత్యాలమ్మగుడి వీధికి చెందిన మస్తాన్ ఒంటెద్దు బండి తోలుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మస్తాన్ ఎద్దును మేపేందుకు పాతకురవపల్లెకు సమీపంలో ఉన్న తన పొలం వద్దకు తీసుకెళ్లాడు. అయితే కొందరు అడవి పందుల కోసం వ్యవసాయ పొలం గట్టు మీద నాటు బాంబులను ఏర్పాటు చేసి వేటాడి పంది మాంసాన్ని విక్రయించడం అలవాటుగా చేసుకున్నారు. ఈ క్రమంలో మస్తాన్ పొలం చుట్టూ నాటు బాంబులు పెట్టారు. ఈ క్రమంలో పొలం గట్లపై గడ్డి మేస్తున్న ఎద్దు వద్ద పెద్ద శబ్దం రావడంతో రైతు మస్తాన్ పరుగున వెళ్లారు. అయితే అప్పటికే వేటగాళ్లు అమర్చిన నాటు బాంబు నమిలి ఎద్దు నోరు పేలిపోయి రక్తపు మడుగులో పడి పోయింది. సమాచారం అందుకున్న పశు వైద్యాధికారులు ఎద్దుకు వైద్య సేవలు అందించారు. కాగా ఎద్దు బతకడం కష్టమని నిర్ధారించారు.

### మిట్టూరులో వ్యక్తి మృతదేహం

**చౌడేపల్లె :** మండలంలోని పుదిపట్ల పంచాయతీ మిట్టూరు సమీపంలోని చెత్తకుంట వద్ద శనివారం రాత్రి ఓ వృద్ధుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. దుర్వాసన వస్తుండడంతో అటువైపుగా వెళ్లిన కొందరు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టారు. మృతదేహం ఆనవాళ్లు చూస్తే మూడు రోజుల క్రితం చనిపోయినట్లు తెలుస్తోంది. కాగా మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిన రెడ్డెప్ప(62)గా మృతుని కుటుంబీకులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గొప్పలు చెప్పారు.. వెళ్లిపోయారు!


మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ


కార్యక్రమం మధ్యలోనే వెళ్లిపోతున్న ఎమ్మెల్యే

- మధ్యలోనే వెళ్లిపోయిన పూతలపట్టు ఎమ్మెల్యే
- ఓపికగా చివరి వరకు ఉండి మహిళలకు సత్కారం చేసిన కలెక్టర్
- నాగయ్య కళాక్షేత్రంలో జిల్లా స్థాయి మహిళా దినోత్సవం

**చిత్తూరు కలెక్టరేట్ :** కూటమి ప్రభుత్వం అది చేస్తోంది...ఇది చేస్తోంది మహిళలకు ఎంతో మేలు చేస్తోంది, సీఎం చంద్రబాబు నాయుడు వల్లే అభివృద్ధి సాధ్యమంటూ పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ గొప్పలు చెప్పుకొచ్చారు. ఇలా అరగంటకు పైగా ఆయన ప్రసంగం సాగించిన ఎమ్మెల్యే చివర్లో ఒకరిద్దరికి సత్కారం చేసి మధ్యలోనే వెళ్లిపోవడం విమర్శలకు తావిచ్చింది. కాగా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ కార్యక్రమం ఆఖరి వరకు ఓపికతో ఉండి వందల మంది మహిళలకు సత్కరించడంపై మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

**సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం**

మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతి రోజు మహిళా దినోత్సవంగా జరుపుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాగయ్య కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు.నగర మేయర్ అముద మాట్లాడుతూ.. ఆడపిల్లలు పుడితే గర్వించే స్థాయికి వచ్చామన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్ మాట్లాడుతూ.. మహిళలు మనోధైర్యంతో బతకాలని కనికరంతో కాదన్నారు. చుడా చైర్మన్ కటారి హేమలత మాట్లాడుతూ.. ప్రతి పనిని సంకల్పంతో చేయడం వల్ల ముందంజలో ఉంటామని చెప్పారు. జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ భారతి మాట్లాడుతూ.. స్త్రీ లేకపోతే జననం లేదు, సృష్టి లేదన్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న వంద మందికి పైగా మహిళలను కలెక్టర్ సత్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి, డీఎంఅండ్‌హెచ్‌వో సుధారాణి, డీసీహెచ్‌ఎస్ ప్రభావతి, మెప్మా పీడీ రవీంద్రబాబు, సమగ్రశిక్ష ఏపీసీ వెంకటరమణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య పాల్గొన్నారు.

## రూ.15 కోట్ల పరిశ్రమకు ..రూ. 88 కోట్ల రాయితీ?

- రాయితీ పేరుతో అధికారుల అక్రమాలు


సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్

**చిత్తూరు రూరల్ (కాణిపాకం):** జిల్లా పరిశ్రమ శాఖలో ఇద్దరు అధికారులు రాయితీల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని చిత్తూరు నోటిఫైడ్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీస్ సొసైటీ చైర్మన్ జీడీ నాయుడు ఆరోపించారు. చిత్తూరు ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పరిశ్రమ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులు చిత్తూరు మండలం అనంతాపురం గ్రామంలోని గ్రావిటా ఇండియా లిమిటెడ్ యూనిట్ పరిశ్రమ, తయారీ పరిశ్రమ కానప్పటికీ పారిశ్రామిక ప్రోత్సాహాలను అందిస్తున్నారని తెలిపారు .రూ.15 కోట్ల యూనిట్‌కు రూ.88 కోట్ల రాయితీ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వీరి అవినీతిపై జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగిందన్నారు. చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలో నెలకొల్పేందుకు పాలసీ ప్రకారం చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ఇష్టానుసారంగా రాయితీలను మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు..వీరి అవినీతి పై విచారణ చేసి గ్రావిట ఇండియా లిమిటెడ్ యూనిట్‌కు మంజూరు చేసిన రాయితీని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమలలో ఆటో నగర్ కార్మికులు రాజేంద్ర, మహేంద్రన్ పాల్గొన్నారు.

# ప్రజాధనం దుర్వినియోగం

- జేసీబీతో రోడ్డు తవ్వకం
- రెచ్చిపోయిన తెలుగు తమ్ముళ్లు


జేసీబీతో రోడ్డు తవ్వకం

**వి.కోట :** అధికార మదంతో తెలుగు తమ్ముళ్లు మండలంలో రెచ్చిపోతూ అక్రమాలకు తెగబడుతున్నారు. వి.కోట–పెర్నంబట్ జాతీయ రహదారిలోని ఏడుచుట్లకోట నుంచి చింతమాకులపల్లి, కాంచిమిట్టపల్లి , బోయచిన్నాగనపల్లిని కలుపుతూ నాయకనేరి వద్ద జాతీయ రహదారులు కలిసేలా సుమారు 5 కిలో మీటర్ల దూరం ఉంది . గుంతలమయమై వర్షం వస్తే ప్రయాణం నరకంలా ఉన్న రోడ్డు కోసం గత టీడీపీ పాలనలో ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. అయితే అధికారంలోకి వచ్చిన గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో బీటీ, సీసీ రోడ్లను మంజూరు చేయించి ఎంపీపీ యువరాజ్ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ప్రజల ఇబ్బందులు తీర్చాలనే సంకల్పంతో ఎంపీపీ రూ.1.47 లక్షలతో రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఇంకా బిల్లులు రావాల్సింది. అయితే మండల స్థాయి టీడీపీ నాయకుడు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లక్షల రూపాయల ఖర్చుతో వేసిన రోడ్డును తవ్వాలని శనివారం ఉదయం పసలమంద గ్రామం వద్ద వేసిన రోడ్డును జేసీబీతో ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ తెలుగు తమ్ముళ్ల విధ్వంసాన్ని అడ్డుకున్నారు. ప్రజల రాకపోకలకు ప్రజాధనంతో నిర్మించిన రోడ్డును తవ్వే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించి రోడ్లు భవనాల శాఖ, పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పు జరిగిపోయిందని తెలుగు తమ్ముళ్లు వెనుతిరిగారు. ఈ రోడ్డును పరిశీలించడానికి జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఎంపీపీ, వైస్ ఎంపీపీ ,అధికారులతో కలసి పరిశీలించారు.

### పోస్టాఫీసు చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

**చిత్తూరు అర్బన్ :** చిత్తూరు నగరంలోని మార్కెట్ చౌక్ వద్ద ఉన్న తపాలాశాఖ కార్యాలయంలో గతనెల జరిగిన చోరీ ఘటనలో ముగ్గురు నిందితులను శనివారం వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ జయరామయ్య కథనం మేరకు.. గతనెల 23వ తేదీన మార్కెట్ చౌక్ వద్ద ఉన్న తపాలాశాఖ కార్యాలయ తలుపులు పగలగొట్టిన నిందితులు, అక్కడున్న రూ.62,945 నగదును చోరీ చేశారు. తపాలాశాఖ అధికారి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి పోలీసులు, సీసీ ఫుటేజీ ఆధారంగా మార్కెట్ చౌక్‌కు చెందిన హేమంత్ (19), వసీమ్ (19), గంగాధరనెల్లూరుకు చెందిన విష్ణు (19) అనే ముగ్గురిని చిత్తూరులోని జింకలపార్కు సమీపంలో అరెస్టు చేశారు. నిందితుల నుంచి కొద్ది మొత్తం నగదును స్వాధీనం చేసుకున్నారు.

### 'టీబీ' ముక్త్‌భారత్ సర్వే పూర్తి

**చిత్తూరు రూరల్ (కాణిపాకం) :** జిల్లాలోని 18 పంచాయతీల్లో టీబీ ముక్త్‌భారత్ సర్వే పూర్తయిందని జిల్లా క్షయ నివారణ అధికారి వెంకటప్రసాద్ పేర్కొన్నారు. చిత్తూరు నగరం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని తన కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముక్త్‌భారత్ కింద ఎంపికైన పంచాయతీల్లో కొన్ని రోజులుగా సర్వే చేపట్టామన్నారు. ఈ సర్వే ప్రతి 1000 మందికి 30 మందిని పరీక్షించామన్నారు. ఇందులో ఎలాంటి టీబీ కేసులు నమోదు కాలేదన్నారు. ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నామన్నారు. 24న ఆ 18 పంచాయతీల్లోని సర్పంచులు, మెడికల్ ఆఫీసర్లకు సన్మానం ఉంటుందన్నారు. 100 పంచాయతీలను లక్ష్యంగా చేసుకుని టీబీ నివారణకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# 'ఎంఈఓ వేధింపులతో ఆత్మహత్యే శరణ్యం'

- బదిలీ కాలేదని ఇంక్రిమెంట్లు నిలిపివేత
- ఓ మహిళా టీచర్ ఆవేదన


ఎస్జీటీ ఉపాధ్యాయురాలు సునీత


వెబ్‌సైట్‌లో ఎగవకనకంపాళెం వద్ద రాధిక పేరు

**పుత్తూరు :** మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) తిరుమలరాజు కక్ష సాధింపులతో తనకు ఆత్మహత్య తప్ప మరోదారి లేదంటూ శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఓ టీచర్ కన్నీటి పర్యంతమయ్యారు. స్థానిక గేట్‌పుత్తూరు ఆంధ్రకేసరి ఎంపీపీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న ఎం.సునీత కథనం మేరకు వివరాలు.. సునీత భర్త సీఆర్‌పీఎఫ్ ఆర్మ్‌డ్ ఫోర్స్‌లో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రిఫరెన్సియల్ కేటగిరీ కింద 2021లో సాధారణ బదిలీ ద్వారా గేట్‌పుత్తూ రు పాఠశాల విధుల్లో చేరారు. గతేడాది సెప్టెంబర్‌లో వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద సునీతను పుత్తూరు మండలం ఎగువకనకంపాళెం యుపీఎస్‌కు డిప్యుటేషన్ కింద వెళ్లాల్సిందిగా ఎంఈఓ ఆదేశించారు. అయితే అప్పటికే గొల్లపల్లి హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ రాధిక ఆ పోస్టుకు విల్లింగ్ ఇచ్చారు. దీంతో సునీత గేట్‌పుత్తూరుకే పరిమితమయ్యారు. అయితే విల్లింగ్ ఇచ్చిన రాధిక మాత్రం ఎగువకనకంపాళెం స్కూల్‌లో జాయిన్ కాలేదు. ఈ నేపథ్యంలో మండలంలో పలువురు జూనియర్స్ ఉన్నా వారందరినీ కాదని ఎంఈఓ మళ్లీ సునీతనే అక్కడికి వెళ్లాలంటూ ఒత్తిడి చేశారు. దీంతో విధిలేక ఇటీవల జరిగిన మండల స్థాయి కౌన్సిలింగ్‌కు వెళ్లిన సునీతకు వెబ్‌సైట్‌లో మండలంలోని ఏ పాఠశాలలోనూ ఖాళీలు చూపకపోవడంతో అన్ విల్లింగ్ ఇచ్చి వెనుదిరిగారు. ఎంఈఓ ఒత్తిడి మేరకే తర్వాత జరిగిన డివిజన్ స్థాయి కౌన్సిలింగ్‌కి వెళ్లినా ఖాళీలు లేక వెనుదిరిగారు. ఇలా ఎంఈఓ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్స్‌కు వెళ్లి వచ్చినా 2024 నవంబర్ నుంచి సునీత ఇంక్రిమెంట్లు సైతం నిలుపుదల చేశారు. ఎలాంటి తప్పుచేయకపోయినా నన్నే ఎందుకు ఇలా వేధిస్తున్నారో తెలియడం లేదని, ఎంఈఓ వేధింపులపై జిల్లా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తనకు ఆత్మహత్యే శరణ్యమని సునీత ఆవేదన వ్యక్తం చేశారు.

**ఎంఈఓ వివరణ**

పుత్తూరు మండల పరిధిలోని ఎగవకనకంపాళెం స్కూల్ నందు ఖాళీ ఉన్న నేపథ్యంలో గేట్‌పుత్తూరులో సర్‌ప్లస్ ఉన్న కారణంగా సునీతను అక్కడికి డిప్యుటేషన్‌పై వెళ్లాలని డీఈఓ ఆదేశాల మేరకే చెప్పడం జరిగింది. సునీత కొద్ది రోజులు వెళ్లి తర్వాత ఆగిపోయారు. దీంతో ఇంక్రిమెంట్ నిలిపివేసినట్లు ఎంఈఓ తిరుమల రాజు వివరణ ఇచ్చారు.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీ నియామకం

**తిరుపతి మంగళం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీని నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన నాయకులను వివిధ హోదాలలో నియమించారు. రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బత్తల గీతాయాదవ్, ప్రధాన కార్యదర్శులుగా పీపీ. గాయత్రిదేవి, పీ.దాక్షాయని, అఫిషియల్ స్పోక్స్ పర్సన్‌గా కమలాపురం శ్రీదేవిరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శులుగా ఎం.జయరాం, వీ.సరస్వతమ్మ, కోడూరు కల్పలతారెడ్డి, ఊడూరు యమునమ్మ, కురుగుండ ధనలక్ష్మి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శులుగా పీ.శేఖర్ మద్దాలి, తులసీయాదవ్, జీ.కృష్ణమూర్తి, కే.సదాశివయ్య, కే.అమరనాథ్, ఎస్.వెంకటరమణ, రాష్ట్ర బీసీ సెల్ అఫిషియల్ స్పోక్స్‌పర్సన్ టీ.వెంకటేశ్వరరావు (లవ్లీ వెంకటేష్), రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శులుగా బీ.వెంకటరమణయ్య, కే. శ్రీనివాసులు, ఎం.సుబ్రమణ్యం, జీ.గోపాల్‌యాదవ్, రాష్ట్ర వన్యవిభాగం ప్రధాన కార్యదర్శులుగా ఆర్.గుణశేఖరరెడ్డి, కేఎం .సత్యనారాయణ, కార్యదర్శులుగా టీ.మధుసూదన్‌రెడ్డి, ఎల్.శ్రీకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా డీ.భక్తవత్సలం, కే.ఉమామహేశ్వరరెడ్డి, ఏ.అన్నాదొరై, రాష్ట్ర ఇంటెలెక్టుల్స్ ఫోరం కార్యదర్శులుగా పీ.జగదీశ్వర్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి పట్టుబాలను నియమించారు.

# ఇదేనా.. మహిళలపై గౌరవం!


అధికారిక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తండ్రి చెన్నకేశవులునాయుడు

**చిత్తూరు టాస్క్‌ఫోర్స్ :** జిల్లా కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయ ప్రాంగణంలో శనివారం అధికారిక కార్యక్రమాన్ని బీసీ కార్పొరేషన్ అధికారులు నిర్వహించారు. ఎక్కడైనా అధికారిక కార్యక్రమాలను ప్రజాప్రతినిధుల చేత ప్రారంభిస్తారు. అయితే జిల్లా కేంద్రంలో మహిళా దినోత్సవం రోజున నిర్వహించిన అధికారిక ప్రారంభ కార్యక్రమంలో మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా చేశారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి చెన్నకేశవులు నాయుడు. అసలు ఆయనకు ఎలాంటి పదవి లేకపోయినా ఇలా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడటం విమర్శలకు తావిస్తోంది. శనివారం జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయ ప్రాంగణంలో టైలరింగ్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే తండ్రి పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో నగర ప్రథమ పౌరురాలు అముద, చుడా చైర్మన్ హేమలత సైతం పాల్గొన్నారు. ఇద్దరు మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ వారి చేత కాకుండా ఎమ్మెల్యే తండ్రి రిబ్బన్ కట్ చేసి టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభించడం విమర్శలకు దారితీసింది. కూటమి పాలనలో మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్, ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

WALK IN INTEVIEW 10.03.2025
Wanted: Male Warden, Librarian and Asst. Librarian
Qualification: Male Warden - Any Degree, Fluent in English, Telugu and Tamil.
For Librarian and Asst. Librarian - Masters in Library Science with Experience Preferred.
Fluent in English, Telugu and Tamil
For Further Details
Dr. AMBEDKAR GLOBAL LAW INSTITUTE, Tirupati
Contact: 7671999071, 9849161157

## సమస్యలకు బెదరక ముందడుగు వేయాలి


మహిళలను సన్మానిస్తున్న ఈవో పెంచల కిషోర్

**కాణిపాకం :** సమాజంలో ఎదురవుతున్న సమస్యలకు బెదరకుండా ముందడుగు వేస్తే...తప్పక మగువకే విజయం సొంతమని ఈవో పెంచల కిషోర్ అన్నారు. కాణిపాకంలోని ఈవో కార్యాలయంలో శనివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలో పని చేసే మహిళా ఉద్యోగులు, సిబ్బందిని సత్కరించారు. తొలుత ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తప్పు జరిగితే ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరిలోనూ ఉండాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు రవీంద్రబాబు, కృష్ణారెడ్డి, ధనంజయ్య, హరి మాధవరెడ్డి, ప్రసాద్, ఈఈ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'పది' ప్రశ్నపత్రాలు వచ్చేశాయ్ ..

**చిత్తూరు కలెక్టరేట్ :** పదో తరగతి పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలు జిల్లాకు వచ్చాయి. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పంపిణీ చేసిన ప్రశ్నపత్రాలు శనివారం ప్రత్యేక వాహనంలో పోలీసు బందోబస్తు నడుమ జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. జిల్లాలో ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పది పరీక్షల ప్రశ్నపత్రాలను డీఆర్‌వో మోహన్‌కుమార్, డీఈవో వరలక్ష్మి సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచారు. అనంతరం వాటిని పోలీసుల బందోబస్తుతో ప్రత్యేక వాహనాల్లో జిల్లాలోని పోలీసుస్టేషన్‌లకు పకడ్బందీగా తరలించారు. ఈ ప్రక్రియలో ఏడీ వెంకటేశ్వరరావు, ఎంఈవోలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629
■ 10th, Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, MA, M.Com, M.Sc, MCA, MBA, MLIS, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT. ✆ 9032030124.

Real Estate

■Sale/Lease/Rent: కాలూరు క్రాస్ వద్ద 31 అం.ల తుడా అప్రూవల్ గల ప్లాట్ అమ్మబడును /శ్రీనివాస మంగాపురం గుడి దగ్గర రూములు-10 Leaseకి ఇవ్వబడును. ✆ 9885067123.

FLAT FOR SALE
■తిరుపతి పోస్టల్ కాలనీ 6th క్రాస్, వినాయక రెసిడెన్సీ1140 Sqft, Eastఫేస్, West ఫేస్, Double Bedrooms గల Flat అమ్మబడును. Ready to Occupy. 8328438974.

■శ్రీపాద సన్నిధి అపార్ట్‌మెంట్‌లో వెస్ట్ ఫేస్ 5th ఫ్లోర్ 900 Sft, Full Woodwork మెయిన్ రోడ్డు, ఫ్లాట్‌ధర.87లక్షలు,కార్‌పార్కింగ్,2లిఫ్ట్,జనరేటర్, బ్యాక్‌అప్, మంగళం రోడ్, TPT, 88612 04425.

HOUSE FOR SALE
■తిరుపతి పుదిపట్ల బ్యాంక్ కాలనీ నందు తుడా అప్రూవల్ హౌస్ 29 అంకణాలు ఉత్తరము పడమర కార్నర్ ఇళ్లు అమ్మబడును. ✆ 98663 48313.
■ఇల్లు అమ్మబడును. కె.ఆదినారాయణ, ✆9490842149, ఉత్తరం-దక్షిణం 34అ., తూర్పు-పడమర 33 అ., డో.నెం.14-16, కృష్ణారెడ్డినగర్, 1st Cross,ఆటోనగర్,తిరుపతి, North Facing.

PLOTS FOR SALE
■తిరుచానూరు పాదుక కళ్యాణ మండపం తూర్పున ఎదురుగా తూర్పు, దక్షిణం రోడ్డు కలిగిన కార్నర్ ప్లాటు 135 అం. అమ్మబడును. ✆ 99088 77955.
■అవిలాల పంచాయితీ ఆఫీస్ దగ్గర టెలిఫోన్ కాలనీలో Plot 40 అం.లు (30x48) దక్షిణ ముఖం గల ప్లాట్ అమ్మబడును. 8317588227, 9440370069.
■తిరుపతి ద్వారకా నగర్, Opp. S.V.అగ్రికల్చర్ కాలేజ్ వద్ద 80 అం. (నార్త్ వెస్ట్ కార్నర్) & 120 అం. నార్త్ ఫేస్ అమ్మబడును. ✆ 8970 333399.
■42 నెలల సులభ వాయిదా పద్ధతిలో ప్లాట్లు అమ్మకానికి కలవు. 0% వడ్డీ. తిరుపతి IIT & IISER కి సమీపంలో, స్పాట్ రిజిస్ట్రేషన్. 9000637999, 8801501376.

■తిరుపతి-చంద్రగిరి రోడ్, తొండవాడ దగ్గర స్వర్ణముఖి Enclave నందు వెస్ట్ ఫేసింగ్ Tuda అప్రూవ్ గల 60అం.లు ప్లాట్ అమ్మకమునకు కలదు.✆ 96674 78879.

TOLET
■తిరుమల బైపాస్ రోడ్డు, P.K.లేఅవుట్ శ్రీనివాసం ఆంజనేయస్వామి గుడి పక్క వీధిలో 2BHK, 1stఫ్లోర్ Westఫేసింగ్, వ్యాపారమునకు, ఆఫీస్‌లకు అనుకూలమైనది.✆9440943399.

WANTED
■లీజుకు కావలెను. తిరుపతిలో రెడ్డి & రెడ్డి కాలనీ / భవాని నగర్ నందు 1500 Sqft to 2000 Sqft గల భవనం హాస్పిటల్ కొరకు Long Leaseకు కావలెను. 94901 64783.

Services

కంప్యూటర్లు -ల్యాప్ టాప్స్
■కొత్త కంప్యూటర్లు 1 సం. వారంటీతో సెకండ్స్ కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్, మొబైల్స్, టాబ్స్ తక్కువ ధరలకు 3 నెలల వారంటీతో పాతవి అప్ గ్రేడ్, సర్వీసింగ్, ఎక్స్చేంజి చేయబడును. S.V.కంప్యూటర్స్, తిరుపతి, 8317509381.

LAPTOP FOR SALE
■HP i3 ల్యాప్‌టాప్స్, టచ్ స్క్రీన్, 1 TB HD, 4 GB రామ్, (6th Gen.) Un used ఓనర్ గోయింగ్ అబ్రాడ్. 22 వేల రూ. (2 1/2 Yrs old),తిరుపతి, 8331857429.

BUSINESS SERVICE

BUSINESS OFFER
■మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబి డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 98430 10487, 8376089771, 011-25920179

Wanted
■Wanted 1) Civil Engineers (3-5Yrs Exp.). 2) Civil Engineers (Quantity Surveyor) (3-5Yrs Exp.). 3) Electrical Engineers (3-5 Yrs Exp.). 4) Site Supervisors (3 Yrs Exp.). 5) Site Accountants (3 Yrs Exp.). 6) Store Incharges (3 Yrs Exp.). 7) Office Boy. (Site Accountant and Store Incharges Proficiency in MS Office and typing skills required). Location: Tirupati, Kalikiri. Email:cnrinfratech18@gmail.com, ✆ 7386242227.
■ తిరుచానూరు మెయిన్ రోడ్డు లాడ్జి నందు పనిచేయుటకు (Male / Female) రిసెప్షనిస్ట్, రూమ్ బాయ్స్ కావలెను. సంప్రదించండి సెల్: 9110550998.

■చిత్తూరు పరిసరాలలో ప్రముఖ సంస్థలో పనిచేయుటకు House Keeping Workers & Supervisor కావలెను. సంప్ర: 9100518607, 9515488473.
■ Marketing Staff (Ladies / Gents, Age 18 to 35Yrs)Wanted for Sales of Plots/ Apartments/Lands at Vadamalapet, Near Tirupati. Good Salary. 90636 12397.
■విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30 సం.లోపు జీ. 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44622
■మీ ఇంటి వద్దనే ఉంటూ మీ మొబైల్ ద్వారా ప్రతి రోజు 50 మెసేజీలు పంపుతూ వారానికి 3,500 సంపాదించుకోండి. వివరాలకు వాట్సాప్‌లో Hi అని మెసేజ్‌చేసి కాల్ చేయండి. 82478 06801.
■WANTED ఫీల్డ్ సర్వీస్ టెక్నీషియన్ (డీజిల్ మెకానిక్) for genesis OEA of Ashok Leyland Generators అర్హత : డిప్లొమా/ ఐటిఐ/బీటెక్ మెకానికల్. సంప్రదించండి : జెనెసిస్ పవరోనిక్స్ ఇండియా Pvt Ltd. TIRUPATI, Phone No. 9246350543 / 9391008543

గమనిక

■Wanted Tele Callers, Office Managers, Marketing Officers, Salary: 12K-25K P.M+Incentives. RKC Group: 9000637999, 8801501376.
■Civil Contractors (Youth/18 to 30 Yrs) Freshers/Exp. Wanted for doing contract work for a New Housing Project at Vadamalapet,Near Tirupati. 90636 12397.
■ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీ:20k ఫోన్ 8977839663, 8977839682
■HYD- రియల్ ఎస్టేట్ Co.కై మార్కెటింగ్ Exe. కావలెను. కోకాపేట్, శంకర్‌పల్లిలో విల్లాస్/ ప్లాట్స్ సేల్స్‌కై జీ+కమీ+ 2వీలర్+రూం+భో-ఫ్రీ.age:34,నె.లక్ష రూ.ఫ్రెష్/Exp.7416396781
■కస్తూర్బా కాపు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ. 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం. HYD. 6309020999
■హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పనిచేయుటకు నర్సులు, కేర్ టేకర్లు, ఆడ/ మగ/ జంట కావలెను. ఫోన్: 8347556162/ 8309615249

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

సాక్షి హెల్త్‌కేర్

CARDIOLOGY
■డా॥సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజీ),ప్రముఖగుండెవైద్యనిపుణులు,సంపూర్ణ గుండె చికిత్స,2Dఎకో,చిన్నపిల్లలగుండెస్కానింగ్,ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఇంటెన్సివ్‌కేర్ సదుపాయం, APSPDCL,గవర్నమెంట్‌ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలనీ,తిరుపతి,9490109100,0877-2258183

CHEST PHYSICIAN
■డా॥గండికోట గురుప్రసాద్, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు, ఉబ్బసము,న్యూమోనియా,టి.బి.చూడబడును.సంప్ర:శ్రీసన్‌షైన్‌హాస్పిటల్,(రిలయన్స్ ఫుట్ ప్రింట్ ప్రక్కన) K.T. రోడ్డు, తిరుపతి,8099937393, 8099937392.
■డా॥ఎస్.సుబ్బారావు,MD(చెస్ట్)ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు, 24గం. అత్యవసర సేవలు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.అలెర్జీ & చెస్ట్‌హాస్పిటల్,DBRరోడ్డు,1stరైట్‌క్రాస్,నారాయణ కాలేజ్ వెనుక,TPT, 0877-2254208, 7416110259.

DIAGNOSTIC CENTER
■మెడల్‌డయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్,లివర్,కిడ్నీ,జ్వరాలకు హార్మోన్లు,విటమిన్లు,రక్త,మూత్రపరీక్షలు,డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఎకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలవు. 9666138962.

EYE CARE CENTRE
■డా.P.A.S.శలపతిరెడ్డి,MS(Oph).డా. I.Thanusha M.S(Oph). సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతోపవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మధురై),Bangalore,Hyd,చెన్నైలోప్రత్యేక శిక్షణపొందినారు.(Govt.Empo's రీఇంబర్స్‌మెంట్Insurance &(EHS)ఆరోగ్యశ్రీ 2280488,9849012366,Time:9.30A.M-8P.M.

NEUROLOGIST
■డా॥M.సుధాకర్‌రావు, M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, వెంకటరమణ హాస్పిటల్ ప్రక్కన,తిరుపతి, 0877-2250600,9949916060.

RHEUMATOLOGY
■డా.వి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజీ సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.